విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, ఆగస్టు 2023

కొనసాగుతున్న మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర– వెలుగోడు : మండల పరిధిలోని రేగడ గూడూరు గ్రామంలో అతిసారవ్యాధి ప్రబలలిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ రేగడ గూడూరు గ్రామాన్ని సందర్శించారు. వ్యాధిగ్రస్తులకు మెడికల్ క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలు గురించి వ్యాధిగ్రస్తులతో మాట్లాడి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా మనం తాగేనీరు ఎక్కడా కూడా కలుషితం కాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఒకవేళ అలా జరిగినట్లయితే ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లయితే సత్వరమే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. గత మూడు రోజులుగా మెడికల్ క్యాంపు కొనసాగుతుంది. మొత్తం 19 మంది అతిసారవ్యాధి బారిన పడ్డారు. ఈనెల 25న ఏడుగురు అతిసారవ్యాధి బారిన పడగా, 26న 9 మంది, 27న ముగ్గురు అతిసారవ్యాధి బారినపడ్డారు. 10 మంది వ్యాధిగ్రస్తులకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను అందజేస్తూ వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అతిసార వ్యాధి పూర్తి నివారణ జరిగే వరకు మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం అతిసారవ్యాధి అదుపులోకి రావడంతో 9 మంది కోలుకొని ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కాంతారావు నాయక్, డా.జహీర్‌వలి, ఎంపీహెచ్ ఈఓ శ్రీనివాసులు, ఎంపీహెచ్ఏ ఫకీర్‌భాష, మాధవిలత,ఆశాలు పాల్గొన్నారు.

వంతెనపై గుంతలు పూడ్చండి

విశాలాంధ్ర –బనగానపల్లె : జురెరు బ్రిడ్జిపై ఉన్న రంధ్రాలు పూడ్చాలని జిల్లా గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కాలింగి రాముడు పేర్కొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో జుర్రెరువాగుపై ఉన్న బ్రిడ్జిరంధ్రాలు పడడంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఈ బ్రిడ్జిపై పట్టణంలోని అవుకుమెట్ట, కొండపేట, భానుముక్కల కాలనీవాసులు అంతేకాకుండా కోవెలకుంట్ల, జమ్మలమడుగు, కడప, అవుకు, తాడిపత్రి అనంతపురం, వెళ్ళు వాహనాలు నిత్యం బ్రిడ్జిపై ప్రయాణిస్తుంటాయని ఇలాంటి బ్రిడ్జిపై రంధ్రాలు పడి చాలా రోజులైనప్పటికీ ఆర్అండ్‌బి అధికారులు పూడ్చకపోవడంలో ఉన్న ఆంతర్య మేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధింత అధికారులు రంధ్రాలు పూడ్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శిల్పి సుబ్బరాయుడు, శివ నాగయ్య, ఖాదర్ బాషా, పెద్ద మునయ్య ,రఫీ దాద్ల శీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : బి.సి.రాజారెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె : నంద్యాల జిల్లా కేంద్రం పద్మావతినగర్ లోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం జిల్లాస్థాయి లగోరి పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి రాజారెడ్డి మాటాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో క్రీడలు ఓభాగం కావాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం చాలా మంది విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా వారికి సరైన ప్రోత్సాహంలేక వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే లగోరి అసోషియేషన్ రాష్ట్ర చైర్మన్ సిద్దార్థ రాజ్, ఉమ్మడి కర్నూల్ జిల్లా సెక్రటరీ వి.శివను ప్రత్యేకంగా అభినందించారు. లగోరి అసోషియేషన్ ఆధ్వర్యంలో బిసి రాజారెడ్డికి శాలువా కప్పి , మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో నంద్యాల 15వ వార్డు కౌన్సిలర్ సాయిరాం కుమార్‌రెడ్డి, లగోరి అసోషియేషన్ రాష్ట్ర సెక్రటరీ అనురాధ, పీఈటీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఫిజికల్ డైరెక్ట శివకుమార్, సల్మాన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర-చాగలమర్రి : స్థానిక ఆర్‌సిఎం ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ కుచెందిన ఆ..పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు, చెన్నై,బెంగళూరు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.18 ఏళ్ల అనంతరం కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అలనాటి జ్ఞాపకాలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి, అప్పటి ఉపాధ్యాయులైన మౌలాలి, సునీల్, మహ మ్మద్ గౌస్,రమేష్,రాజ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది బాలస్వామి, జీవరత్నంలను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అంతకు ముందు మృతిచెందిన పూర్వ ఉపాధ్యాయులు సురేష్‌వర్మ, నారాయణ మ్మ, చిన్నపురెడ్డి,ప్రకాష్ రెడ్డి, దస్తగిరిలకు,పూర్వపు విద్యార్థి హరిబాబుకు నివాళి అర్పించారు.కార్యక్రమంలో నరసింహ, గఫార్, నసీభ్, హుసేన్ భాష, ఆసీఫ్, ఖాదర్‌బాషా, మహమ్మద్ గౌస్, మహమ్మద్ రఫి, శ్యాబుద్దీన్, అబ్దుల్‌రఫి, షబ్బీర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

అహోబిలేశుడికి హారం విరాళం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామికి ఆదివారం దొర్నిపాడు మండలానికి చెందిన గోపవరం బాల వెంకటరెడ్డి అనే భక్తుడు 27.970 గ్రాముల బంగారు హారాన్ని అలాగే 167.300 గ్రాముల ఒక వెండి పళ్లాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం మనియార్ సౌమ్యనారాయణన్ సదరు భక్తునికి, కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

రెడ్ టెన్నిస్‌బాల్ క్రికెట్ ఆల్ రౌండర్‌గా..

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రికి చెందిన జహంగీర్‌బాషా తనయుడు అర్షద్ అనే యువకుడు విశాఖపట్నంలో జరిగిన "3వ జాతీయ క్యాడెట్ అండర్ 17 రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్"లో రాష్ట్రం నుండి ప్రాతి నిధ్యం వహించి, బెస్ట్ ఆల్ రౌండర్‌తో పాటుగా బెస్ట్ బౌలర్‌గా అవార్డు పొంది రికార్డు సృష్టించాడు. క్రీడలో రాణిస్తున్న అర్షద్‌ను రాష్ట్ర ఆయిల్ కార్పొ రేషన్ చైర్మన్ గౌసియా బేగం, రాష్ట్రం వైసీపీ మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి బాబులాల్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీర్, సర్పంచ్ తులశమ్మ, ఉపసర్పంచ్ సోహైల్ లు అభినందించారు.

ఫిష్ ఆంధ్ర షాప్ ప్రారంభం

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులోని తపాల కార్యాలయ సమీపంలో ఆదివారం ఫిష్‌ఆంధ్ర-2 చేపల షాప్ ను ఎంపీపీ రమేష్, సర్పంచ్ జైపాల్‌లు ప్రారంభించారు. షాప్ యజమాని రమణ చేపల అమ్మకాలు ప్రాంభించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ తిరపెం రెడ్డి,షంషీర్,మండల ఉపాధ్యక్షులు శంకర్‌నాయక్, రామ్మోహన్‌రెడ్డి,గోవిందు, గోవర్ధన్‌రెడ్డి, రమేష్, ఆన్సర్‌భాష, నాగన్న నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అధ్యక్షుడిగా అమర్నాథ్‌రెడ్డి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పట్టణంలోని దివ్య రెసిడెన్సిలో ఆదివారం జరిగిన కర్నూలు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గా ఏకగ్రీవం అయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సీనియర్ ఉపాధ్యక్షుడిగా కేదార్నాథ్, కార్యదర్శిగా నవీన్ కుమార్ , సంయుక్త కార్యదర్శులుగా రోహిత్, గీతాంజలి ,కోశాధికారిగా వెంకటేశ్వరమ్మ, కార్యవర్గ సభ్యులుగా మహేష్ బాబు, లక్ష్మీకాంత రెడ్డిలు ఎన్నుకున్నట్టు తెలిపారు. ఎన్నికల అధికారిగా సుదీర్ , జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి అబ్జర్వర్ గా నాగరత్నమయ్య , రాష్ట్ర సంఘం అబ్జర్వర్ గా రేవంత్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నుంచి కాశీ రావు హాజరయ్యారు. నూతన అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధి చేయడం కోసం జిల్లాలో సెప్టెంబర్ నెల లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

మలి విడత అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధమ సంవత్సరం బి.ఎ, బియస్సి (బాటనీ, జువాలజీ) మరియు బీకాం(సిఏ) గ్రూపులకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ మలి విడత ప్రారంభమయ్యాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగన్న తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి సెప్టెంబర్ 1 వరకు అంతర్జాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ కళాశాలలో ఉచితంగా చేస్తామన్నారు.. ఇతర వివరాలకు 8790916832, 9676111365 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ఇద్దరు సచివాలయ ఉద్యోగులకు సస్పెన్షన్
- మున్సిపల్ కమిషనర్‌కు షోకాజ్ నోటీస్ జారీ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమ్యూన్

విశాలాంధ్ర -నంద్యాల : నంద్యాల పట్టణ వార్డు సచివాలయాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గైర్హాజరైన ఇద్దరు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు మరో ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో తాను గ్రామ, వార్డు సచివాలయాల తనిఖీ సమయంలో సచివాలయాల్లోని సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరుకావడంతో పాటు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు గమనించడమైందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ మొక్కుబడి రీతిలో వ్యవహరించడం జరుగుతోందన్నారు.

నంద్యాల పట్టణంలోని లలితనగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.బాబావలి, సలీం నగర్ సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎం. సుధాకర్‌రెడ్డిల హాజరు సరిగా లేక పోవడంతో సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే జగజ్జననినగర్ సచి వాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అజమతుల్లా, నూనెపల్లి హరిజనవాడ సచివాలయ వార్డు అడ్మిని స్ట్రేటివ్ సెక్రటరీ నారాయణ, వైఎస్సార్‌నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ కె.జస్వంత్‌బాబులకు సంజాయిషీ నిమిత్తం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గత 6 నెలల కాలంలో సంబంధిత సచివాలయాల్లో ఒకసారి కూడా తనిఖీ చేయకపోవడం, స్పందన ఫిర్యాదులను ఎస్ఎల్ఎ సమయంలో పరిష్కరించక పోవడం, ఏపి సేవ పోర్టల్‌కు సంబంధించిన 21 సేవలు ఎస్ఎల్ఎ దాటి పెండింగ్‌లో ఉన్న కారణంగా సంజాయిషీ కోరుతూ మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్...
విధులకు డుమ్మా.. నిత్యం బాస్‌సేవ లోనే..

గ్రామ రికార్డులు తారుమారు చేయడంలో దిట్ట
ప్రభుత్వ భూములు బంధువులకు దాసోహం
ప్రజా ప్రతినిధుల అండదండలు బేష్
ఏళ్ల తరబడి మండలాన్ని వదలని వీఆర్వో
లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం
-ఎం.దాసు ఆత్మకూరు ఆర్డీఓ

విశాలాంధ్ర-మిడుతూరు: ఆయన ఓచిరుద్యోగి... ఆ మండలంలో పెత్తనం చెలాయిస్తున్నాడు.. రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో చెలరేగిపోతుంటాడు. మండలంలోని వీఆర్వోలకు ఆయనే పెద్దదిక్కుగా మారాడు. ఆయన విధులను పక్కనపెట్టి మండల బాస్‌సేవలో తరిస్తున్నాడు. గ్రామ రికార్డులను తారుమారు చేయడమే కాకుండా పక్కగ్రామ రికార్డులను తారుమారు చేయడంలో సిద్ధహస్తుడిగా పేరు గడించాడు. ప్రభుత్వ భూములను బంధువులకు దాసోహం చేస్తున్నాడు. ఆమండలంలో ఎవరి నోట విన్న ఆ వీఆర్వో పేరు ప్రధానంగా వినిపిస్తుంది. రెవెన్యూశాఖలో కీలకమైన పసలీలను మార్పులు చేయడంలో అందవేసిన చేయిగా మారాడు. మండల పరిధిలోని ఓగ్రామ విఆర్వో మండలానికి రెండో బాసుగా వెలుగుతున్న వైనంపై విశాలాంధ్ర ప్రత్యేక కథనం.
మండల పరిధిలోని మాసపేట గ్రామ వీఆర్వో ఆ మండలం మొదటి బాస్‌కు అత్యంత సన్నిహితంగా ఉండటంతో అందరికీ నోట్లో నాలుకలా మారిపోయాడు. అక్రమార్జనకు అలవాటు పడిన వీఆర్వో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రెవెన్యూ సమస్యలను చిటికలో పరిష్కరిస్తారని పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడు. మండలంలో రెవెన్యూశాఖలో ముందుగా ఆయన పేరు ప్రధానంగా వినిపి స్తుంది. సుమారు 15 ఏళ్లుగా మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. అదే మండలంలో తలారిగా పనిచేసిన ఆయన వీఆర్వో పదోన్నతి పొందాడు. అంతేకాక గత కొన్ని నెలల కిందట సాధారణ బదిలీలో భాగంగా జిల్లాకలెక్టర్ నందికొట్కూరు మండలంలోని నాగటూరుకు బదిలీ చేసిన ఆ వీఆర్వో విధుల్లో చేరకపోవడం ఆయన స్థానంలో ఎవరైనా వస్తే వారిని భయభ్రాంతులకు గురిచేయడం..జిల్లా అధికారులు ఆదేశాలను బేఖాతర్ చేయడం ఇలాంటి ఆ వీఆర్వోకు మామూలేనని పలువురు బహిరంగంగా చర్చించుకోవడం విశేషం. కాదనకుండా తన ఉద్యోగ ప్రస్థానంలో మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి అండదండలతో ఆగ్రామం ఈగ్రామం అంటూ ఇంచార్జిగా వెళ్తూ ఆశ్చర్య పరుస్తాడు. మండల పరిధిలోని తలముడిపి, తిమ్మాపురం, వీపనగండ్ల, చెరుకుచెర్ల, చింతలపల్లె తదితర గ్రామాలకు ఇన్చార్జిగా దాదాపు 15 గ్రామాల్లో పనిచేయడం విశేషం. వీఆర్వో దాదాపు 15 ఏళ్లుగా ఇక్కడే పనిచేస్తూ ఏ అధికారిని లెక్క చేయకపోవడం, పోస్టింగ్ అక్కడ పనిచేసేది ఇక్కడ అన్నట్లు వ్యవహరిస్తుంటాడు. మండలంలో ఆ వీఆర్వో చెప్పిందే వేదం. ఉన్నతాధికారులను చేతుల్లో పెట్టుకుని రికార్డులు తారుమారు చేయడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. ప్రభుత్వ భూములను వారి బంధువుల పేర్ల మీద అంతర్జాలంలో పొందు పరచి దాసోహం చేస్తున్నాడు. గతంలో పట్టా భూమిని ఇతరులకు అంతర్జాలంలో చేయడంపై ఆ వీఆర్వోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు రైతులు వాపోయిన సంఘటనలు కోకొల్లలు. సాధారణంగా ఓ ఉద్యోగి మూడు నుండి ఐదేళ్ల లోపు ఒకే చోట పని చేస్తారు. కానీ ఈ వీఆర్వో మాత్రం ఏళ్ల తరబడి మండలంలో పనిచేయడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆ వీఆర్వో పై దృష్టి సారించి మండలం నుంచి బదిలీ చేయాలని గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై ఎం.దాసు ఆత్మకూరు ఆర్డీఓను వివరణ కోరగా సదరు ఉద్యోగి ద్వారా తాము నష్టపోయినట్లు ఎవరైనా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి ఆ ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొనసాగుతున్న జర్నలిస్టుల దీక్షలు

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఎపియు డబ్లుజె రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాఅధ్యక్షులు మధు బాబు, చలం బాబుల ఆధ్వర్యంలో ఆరోరోజు దీక్షలో బండి ఆత్మకూరు విలేకరులు ఇస్మాంయల్, నాగరాజు, రంగస్వామి, ఆంజనేయులు,చంద్రబాబు, సుబ్బయ్య, మాబాషా, పాణ్యం విశాలాంధ్ర శ్రీనివాసులు, నంద్యాల శ్రీను, చంద్రుడు, సుబ్బయ్య, బాధితుడు మధు పాల్గొన్నారు. సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఆర్‌ఐసి చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి బాబుల్లా తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహానంది మీడియా మిత్రులపై దాడి చేయడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్ అయిన విలేఖరులపై దాడులకు పాల్పడడం విచారకరమని, ఇప్పటికయినా వారికి న్యాయం చేయాలని, తప్పుడు కేసులను ఎత్తివేయాలని కోరారు. ఎపియుడబ్లుజె దీక్షలకు గౌరవాధ్యక్షులు, సలహాదారులు జనార్ధన్ రెడ్డి, శశిశేఖర్, కనకరాజు, ఎపియుడబ్లుజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, కమిటీ సభ్యులు విజయ్, హిదాయత్ తదితరుల మద్దతు పలికారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావ్, పట్టణ అధ్యక్షుడు చింతలయ్య తదితరులు పాల్గొని దీక్షలను విరమింపజేశారు.

వర్షం కోసం పూజలు

విశాలాంధ్ర -చాగలమర్రి : వర్షాలు పడి ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాల కోసం చాగలమరి కి చెందిన రజకులు ఆదివారం గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాగలమర్రికి చెందిన 35 కుటుంబాలు మండలంలోని మల్లె వేముల గ్రామ సమీపంలోని వక్కిలేరులో గంగమ్మకు ప్రత్యేక పూజలు,జలాభిషేకం చేసారు. అలాగే గంగమ్మకు బోనం సమర్పించి వర్షాలు పడి పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తమ మొక్కులను తీర్చుకున్నారు.

కార్యక్రమంలో సుబ్బరాయుడు, రమణ, శ్రీను, నరసింహ, సుబ్బయ్య, తిరుపాలు, కిట్టయ్య, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, రాజా, చిన్న, తదితరులు పాల్గొన్నారు

ఉయ్యాలవాడ: వరుణ దేవుడి కరుణ కోసం మండలంలోని మాయలూరు గ్రామ సమీపంలో పొలిమేరలో శక్తి దేవత పెద్దమ్మ తల్లికి గ్రామస్తులు ఆదివారం పూజలు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు భూమి పదునయే వర్షాలు కురవలేదు. మిరప, పత్తి, మినుము, తదితర పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. చల్లని తల్లి దీవెనలతో వర్షాలు కురవాలని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే..

విశాలాంధ్ర -డోన్ రూరల్ : త్వరలో జరగనున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని ఆపార్టీ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు జోస్యం చెప్పారు. ఆదివారం డోన్ పట్టణంలోని 102,103 బూత్‌లలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్య క్రమం చేపట్టారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకర్శితుల ను చేసిందన్నారు. వైసీపీ పాలనతో ప్రజలు విసిగి పోయారని, 2024 ఎన్నికల్లో తమ విలువైన ఓటు టీడీపీకే వేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్య క్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున హాజరయ్యారు.

30న యాగంటిలో దుకాణాల బహిరంగ వేలం

విశాలాంధ్ర- బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానమును నందు భక్తుల సౌకర్యార్థము టెంకాయలు, పండ్లు, బొమ్మల దుకాణాలు, ఐస్‌క్రీము అమ్ముకొను హక్కు కొరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. ఈనెల 30న బుధవారం ఉ.11.30 గం.కు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

చౌడేశ్వరికి రూ.1.65 లక్షల విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాభివృద్ధిలో మండల పరిధిలోని నందవరానికి చెందిన ఉలువల సురేష్ కుమార్‌రెడ్డి, కుమారుడు మధుసూదన్ రెడ్డి, కుమార్తె సంధ్యరెడ్డిలు ఆలయ మాజీ చైర్మన్ పి.ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి,అర్చకులకు రూ.1.65 లక్షల నగదు అందించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు కుంకుమార్చన అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.

చర్చి నిర్మాణ ప్రారంభోత్సవ పనులు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం పరిధిలోని పెద్ద బోధనంలో పరిశుద్ధ స్తెఫెన్ చర్చి నిర్మాణ పనులు నంద్యాల అధ్యక్ష ఖండపు బిషప్ రైట్ రెవరెండ్ డా.పుష్ప లలితమ్మ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పురాతనచర్చిలో ప్రత్యేక ప్రార్థనలను ఏర్పాటు చేశారు. తాత్కాల్కంగా ప్రార్థించేందుకు ఏర్పాటుచేసిన రేకుల షెడ్డు ప్రార్థన మందిరాన్ని ఆమె ప్రతిష్టించారు. కార్యక్రమంలో పెద్ద భోదనం పాస్టర్ చైర్మన్ రెవ సంపత్ కుమార్, ఎండపల్లి జ్ఞాన సుందరం, జేస్తాది వినోద్, తిట్లపుల్లయ్య,యూసుఫ్, సభ్యులు సుధాకర్ భోని చర్చిస్ కమిటీ సభ్యులు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

104 బసాపురంలో గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : దేశాన్ని కాపాడండి, రాష్ట్రాన్ని రక్షించండి అంటూ సీపీఐ రాష్ట్ర పార్టీ చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని మండలంలోని 104 బసాపురం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు ఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రలిక విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందాయన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ బినామీలుగా మలుచుకోవడం ప్రస్తుతమున్న అధికార పార్టీలకు సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకునే వైసీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే బస్సు యాత్రను చేపట్టడం జరిగిందని తెలియజేశారు. సెప్టెంబర్ 2న ఆలూరు పట్టణంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

చవితికి ముస్తాబవుతున్న గణేష్‌లు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : త్వరలో జరగనున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహాలు పెద్దఎత్తున తయారుచేసి విక్రయిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈఏడాది కరోనా పరిస్థితులు తగ్గి పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో నెల ముందుగానే వినాయక చవితి పండుగ వాతావరణం నెలకొంది. స్థానికలోని కందుకూరు రోడ్డులోని టీఎంసీ దాల్ మిల్ సమీపంలో వినాయక చవితి పండుగ కోసం గణేష్ విగ్రహాలను తయారీ మరియు అమ్మకాలు జరుగు తున్నాయి. ఈసందర్భంగా విగ్రహాల తయారీదారుడు సుధాకర్ మాట్లాడుతూ స్థానికంగానే ధరతో పాటు గణేష్ విగ్రహాలు కోరిన సైజులలో తయారు చేసి ఇవ్వడం జరుగుతుందని సుధాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ ప్రాంత ప్రజలు సద్వినియోగం ఆయన విజ్ఞప్తి చేశారు.

చేయి చేయి కలిపారు..బాగు చేశారు

విశాలాంధ్ర- హొలగుంద : ఎవరు వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ముస్లిం సోదరులు హహలే హదీస్ జమాత్ పెద్దలు యువకులు సున్నతుల్ జమాత్ పెద్దలు యువకులు ఐక్యమత్యంతో కలిసి హొలగుందలో ఆదివారం కభరస్థాన్లో సమాధానం చేసి గర్సు వేసి కొత్త రోడ్డును వేశారు అలాగే పిచ్చి మొక్కలు కంపచోట్లను తొలగించారు గతంలో కబార్‌స్తాన్‌లో వేసిన మట్టిని జెసిబి యంత్రం సొంతో ట్రాక్టర్లను వేసి తొలగించారు అలాగే రాళ్ల బండలు సిమెంటు ఇటుకలను ఎత్తివేశారు కబర్సంలో ఎవరైనా చనిపోతే శవ సంస్కారం చేయడానికి తీవ్ర ఇబ్బంది ఉండేదని అందుకోసం ముస్లిం యువకులు, పెద్దలు అందరి సహకారంతో చందాలు విరాళాలు పోగుచేసుకుని శ్రమదానం ద్వారా కబర్ స్తాన్ అభివృద్ధి చేయడం జరిగిందని ముస్లిం యువకులు చికెన్ మహబూబ్ బాషా షఫీ ఉమర్ జిన్ను నూర్ తెలిపారు జెసిబి యజమానులు కొలిమివాహీద్ తంబాకు ఫయాజ్ మట్టి తోవడానికి ఉచితంగా జెసిబి యంత్రాలను వదిలారని అలాగే 8 మందిట్రాక్టర్ యజమానులు శ్రమదానం కోసం ట్రాక్టర్ సదుపాయం కల్పించారని అన్నారు ముస్లిం మత పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు స్మశాన వైరాగ్యంతో ఉన్నకబర్స్తాన్ను ముస్లిం మత పెద్దలు యువకులు బాగు చేసినందుకు ప్రజలు అభినందించారు శ్రమదానంకార్యక్రమంలో మౌలి హబీబుల్లా మౌల్వి ఫాతిర్ ముస్లిం యువకులు చికెన్ మహబూబ్ బాషా షఫీ ఉమర్ జిన్ను నూర్ వలి యూసుఫ్ జాకీర్ రఫీ క్ సాబ్ షకీల్ ఫయాజ్ హద్దు అమన్ అలి మా భాష సొది భాష సలాం డి ఎస్ భాష అబ్దుల్ సుభాన్ మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా ముస్లిం సోదరులు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కబర్స్తాన్ చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు పందులు దూరి సమాధులను ధ్వంసం చేయడమే కాక అపవిత్రంగా చేస్తున్నాయని అందుకోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన జిల్లా జిల్లా ఒక బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్ ఎంపీపీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రహరీ గోడ నిర్మించాలని ముస్లిం సోదరులు యువకులు విజ్ఞప్తి చేశారు సమాధానంలో పాల్గొన్న యువకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఉద్యానవన అధికారులు చర్యలు తీసుకుని టెంకాయ జామ నిమ్మ మొక్కలు పంపిణీ చేస్తకబర్సం చుట్టూ మొక్కలను పెంచి అభివృద్ధి చేసుకుంటామని ముస్లిం మత పెద్దలు యువకులు కోరారు.

శ్రమదానంతో బాగుపడిన రోడ్డు

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, ఆగస్టు 2023

బస్సుయాత్ర జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు

విశాలాంధ్ర-నంద్యాల : బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు కోరారు. సిపిఐ రాష్ట్ర బస్సు జాత నంద్యాల పట్టణానికి సెప్టెంబరు 1న పట్టణంలోని టౌన్ హాల్లో సాగు, త్రాగునీటి ప్రాజెక్టుల సాధనకై జరుగు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి జీప్ జాత ప్రారంభమై ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాల్లో ప్రచారం నిర్వహిస్తూ నందికొట్కూరులో బహిరంగ సభతో ముగించబడునని తెలిపారు. ఈయాత్రను సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు ప్రారంభిస్తారని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే భాస్కర్, బాలకృష్ణ, రమేష్ బాబు ప్రభాకర్ ప్రజానాట్యమండలి వాసు నాయకత్వం వహిస్తారన్నారు. 28న బనగానపల్లెలో ప్రారంభమై అవుకు, కొలిమిగుండ్ల మీదుగా మధ్యాహ్నం కోవెలకుంట్ల చేరుకుంటుందని, భోజనం అనంతరం దొర్నిపాడు, ఉయ్యాలవాడ, చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల, మహానందిలో రాత్రి బస వసతి ఉంటుందన్నారు. 29వ తేదీ బండి ఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు కొత్తపల్లె, పాములపాడు, జూపాడుబంగ్లా, పగిడాల, నందికొట్కూరులో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు జీపు జాతను స్వాగతం పలికి జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

మోసపూరితపు మోడీ, జగన్ లను గద్దె దింపుదాం

విశాలాంధ్ర- పత్తికొండ : కేంద్రంలో మోసపూరితపు మోడీని, రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని గద్దె దింపి, రాష్ట్రాన్ని రక్షించుకొని- దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లాకార్యదర్శి బి.గిడ్డయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల పాలనా కాలంలో సామాన్య ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం చేయకపోగా, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెంచేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మతోన్మాదం పేరుతో బిజెపి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనుల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం జగన్ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ, అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, సంక్షేమంతో పాటుఅభివృద్ధి కూడా జరగాలన్నారు. సంక్షేమం ,అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు రెండు కళ్లు లాంటి వని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అంటూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ తలపెట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ రెండవ తేదీన పత్తికొండకు చేరుకుంటుందని, ఈ బస్సు యాత్ర విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, ప్రజా సంఘాల నాయకులు మాదన్న, గుండు భాష, తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర- హొలహర్వి: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామని ఆంజనేయులు తెలిపారు. హోలహర్వి మండల పరిధిలో రాష్ట్రాన్ని బాగు పరచాలని ఉద్దేశంతో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆదివారం గోడపత్రిక విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంత వరకు అరకొర మాత్రమే వర్షం కురవడంతో రైతులు అక్కడక్కడ పంటలు సాగు చేశారన్నారు. సాగు రైతులు వర్షాలు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.

విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం సెప్టెంబర్ 15న

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం నందు ఆదివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామంజనేయులు, సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిళ్లు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షతన కర్నూలు చుట్టుపక్కల గ్రామాల నుంచి అగ్రిగోల్డ్ ఏజెంట్ మిత్రులు సమావేశమై అగ్రిగోల్డ్ అంశాల మీద చర్చించుకోవడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో మరియు, ఈ ప్రభుత్వంలో 9 సంవత్సరాల నుంచి నిరంతర పోరాటం కొనసాగిస్తూనే ఉన్నాము. అయినా కూడా అగ్రిగోల్డ్ బాధితులైన మాకు ఎటువంటి సంపూర్ణ న్యాయం జరగడం లేదు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలాన్ని వృధా చేసినా ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా మా సమస్యను ఆరు నెలల్లో తీరుస్తామని ఆరోజు ఎలక్షన్ల ముందు ప్రస్తుతం ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి చెప్పారు. ఈరోజు ఎలక్షన్ల పీరియడు ఇంకొక ఆరు నెలలు మాత్రమే ఉంది. మరి ఈ ఆరు నెలల కాలంలో కూడా మా అగ్రిగోల్డ్ సమస్యలను తీర్చకపోతే మా గోడుని ఎవరితో ఎల్లబోసుకోవాలో మాకు అర్థం కావడం లేదు. ఈరోజుటికి దినదిన గండంగా మేము అగ్రిగోల్డ్ బాధితులము జీవనాన్ని కొనసాగిస్తున్నాము. ప్రజల చేత అగ్రిగోల్డ్ డబ్బులు కట్టించి ఎన్నో వేల ఎకరాల ఆస్తులను సంస్థ కూడా పెట్టింది. కానీ ఇంతవరకు ప్రభుత్వాలుగానీ, కోర్టు గాని, యాజమాన్యం గాని ఉన్నటువంటి ఆస్తులను అమ్మకపోగా, బాధితుల పక్షాన నిలబడి బాధితులకు న్యాయం చేయాలని ఏ ఒక్కరు కూడా ఆలోచించడం లేదు. మరి ఇటువంటి తీవ్రమైన సమస్యను బాధితులను మేమందరము అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడ పట్టణంలోని జింఖానా కాలేజీ గ్రౌండ్స్ లో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం అనే పేరుతో మహాధర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈధర్నా కార్యక్రమానికి కర్నూలు బ్రాంచ్ కి సంబంధించి ఏజెంట్ మిత్రులు అలాగే అగ్రిగోల్డ్ సంస్థలో డబ్బులు కట్టిన అగ్రిగోల్డ్ బాధితులందరూ కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని తీర్మానం చేసి, కరపత్రం విడుదల చేయడం జరిగింది. అదే విధంగా ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి గారు అగ్రిగోల్డ్ సమస్య పైన వెంటనే స్పందించి అగ్రిగోల్డ్ బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి గుంగి.రమేష్ ,పి.నాగరాజు, మధు,సురేష్, వెంకటరమణ రాజు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సోమన్న ఎన్నిక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అఖిల భారత విద్యా సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా నూతన కమిటీని 11 మంది ఆఫీస్ బేరర్స్,23 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు,45 మంది జిల్లా సమితి సభ్యులను ఎన్నుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్ ప్రకటించారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నూతనకమిటీతో కలిసి సమావేశం నిర్వహించారు. రెండు రోజులుగా జరిగిన జిల్లా నిర్మాణ మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశామని తెలిపారు.

తీర్మానాలు ఇవే..

జిల్లాల విభజన తరువాత రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా కర్నూలు జిల్లానే కాబట్టి జిల్లాలో చదివే విద్యార్థుల ఫీజులన్ని ప్రభుత్వమే చెల్లించాలి.
ఉర్దూ,రాయలసీమ, క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలి.
కోడుమూరు,మంత్రాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి.
ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు మోడల్ స్కూల్, నియోజక వర్గానికి పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి.
మూసివేసిన హాస్టళ్లను తిరిగి పునఃప్రారంభించి, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.
న్యాయ కళాశాల ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేసి,నిర్మాణ పనులు ప్రారంభించాలి.
వివాదాలకు కేంద్రబిందువుగా ఉన్న రాయలసీమ యూనివర్సిటీని ప్రక్షాళన చేయాలి.
పై తీర్మానాలను పరిష్కరించేంత వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.

నూతన కమిటీ :

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న(కర్నూలు), జిల్లా ప్రధాన కార్యదర్శిగా షాభిర్ బాషా(ఆదోని), జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా విజేంద్ర (ఎమ్మిగనూరు), రంగస్వామి(కోడుమూరు),శరత్‌కుమార్ (కల్లూరు), అల్తాఫ్(పత్తికొండ),థామస్(మంత్రాలయం),దస్తగిరి (ఆదోని),శ్రీరంగ (ఆలూరు),మునిస్వామి (ఆర్ యూ) లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ,సమితి సభ్యులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర : నందవరం : రాష్ట్రాన్నికాపాడుకుందాం, దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1,2 తేదీల్లో జిల్లాలో జరుగుతున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్య, సహా య కార్యదర్శి విజేంద్రలు అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్న దళితులు, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలపై ప్రత్యక్ష దాడులు చేస్తుందని అన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, విమర్శించిన మేధావులు, మీడియా, ప్రజల పై దేశ ద్రోహం,ఉపా కేసులు బనాయించి ప్రశ్నించే హక్కులను కాలరాస్తోన్నాడని అన్నారు. అంతేకాకుండా దేశంలో కుల,మతాలను రెచ్చగొడుతూ, మత కలహాలను సృష్టించి, గొడవలను రాజేస్తున్నాడని అన్నారు.కావున కేంద్రంలో నరేంద్ర మోడీ ని,రాష్ట్ర జగన్ మోహన్ రెడ్డి ని గద్దె దించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రకావున జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర సెప్టెంబర్ 1,2 తేదీల్లో కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుందని,1 తేదీ కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి,2 వ తేదీ సాయంకాలం 4:00 గంటలకు పత్తికొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని,ఈ బహిరంగ సభకు వందలాది మంది తరలి వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు విజయ్ కుమార్ , శాంతన్న, మల్లి, తిమ్మప్ప,మల్లేష్,పాల్గొన్నారు.

నిమజ్జనం సాఫీగా జరిగేలా చూడాలి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి టీజీ భరత్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : మరికొద్ది రోజుల్లో రానున్న వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనంపై కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టి.జి భరత్ ఆందోళన వ్యక్తం చే శారు. ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన నిమజ్జనం అంటేనే నీటితో కూడుకున్న దన్నారు. ప్రస్తుతం కె.సి కెనాల్ లో ఒక చుక్క నీరు లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ తర్వాత అంత వైభవంగా కర్నూలు నగరంలోనే వినాయక నిమజ్జనం జరుగుతుందన్నారు. కె.సి కెనాల్ లో నీరు లేకపోవడంతో కర్నూల్లో కొలువుదీరే వేలాది వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేయడం ఎలా అన్న ఆందోళన భక్తుల్లో నెలకొందన్నారు. అధికారులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలన్నారు.

అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి కె.సి కెనాల్ కు నీరు విడుదల చేయించుకొని నిమజ్జనం సాఫీగా జరిగేట్లు చూడాలని భరత్ చెప్పారు. లేదంటే ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : దేశాన్ని రక్షించుకుందాం రాష్ట్రాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఈనెల 17న ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత బస్సు యాత్ర సెప్టెంబర్ 1న నంద్యాల చెక్ పోస్ట్ చేరుకుంటుందని నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈబస్సుయాత్రకు కర్నూలు నగర పార్టీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి జిల్లా పరిషత్ నుండి దాదాపుగా వెయ్యి మంది కార్యకర్తలతో ర్యాలీ, పాత బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. ఈసభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శులు జేవి సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేష్, సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య హాజరవుతున్నారన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని ఆదివారం 19వ వార్డులోని ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి నగర్‌శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా శాఖ కార్యదర్శి మల్లేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సభ్యులు కుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ నగరంలోని సమస్యలపై బస్సు యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడాకి మన పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేద్దామని నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణం చేపట్టాలన్నారు.కర్నూల్ నగర ప్రజలకు దాహార్తిని తీర్చే దానికోసం మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తక్షణమే నిర్మాణం చేయాలని హంద్రీ నది పరివాహక ప్రాంతాలు వరదకు గురి కాకుండా వరద నివారణ గోడను నిర్మించాలని పలు సమస్యలపై కర్నూల్ నగరంలోని పాత బస్టాండ్ లో జరుగుతున్న గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని శాఖ సభ్యులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో శాఖ సహాయ కార్యదర్శి రాజశేఖర్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు శ్రావణి మహిళా నాయకులు పావని సుధాదేవి స్వప్న నాగలక్ష్మి అక్క పూల ముసలమ్మ గిరి రాజశేఖర్ పాండు భాష సురేంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు రాకపోయే.. పంటలు ఎండిపోయే..

నీళ్లు లేక వెలవెలబోయిన ఆలూరు బ్రాంచ్ కెనాల్

నీళ్లు లేకపోవడంతో ఎండిపోతున్న పంట

విశాలాంధ్ర - చిప్పగిరి: రైతులు సాగుచేసిన పంటలకు సకాలంలో వర్షాలు వస్తాయని అదేవిధంగా ఆయకట్టు రైతులకు కూడా కెనాల్ ద్వారా సాగునీరు వస్తాయని రైతులకు గంపెడు ఆశతో పంట పొలాలలో విత్తనాలను సాగు చేస్తే సరైన సమయంలో వర్షాలు కురవక ఆయకట్టు కింద పొలాలకు నీరు అందక సాగుచేసిన పంటలు ఎండు ముఖం పట్టాయని రైతులు వాపోతున్నారు. తుంగభద్ర నుండి హెచ్ ఎల్ సి కెనాల్ ద్వారా ఆలూరు బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్ట రైతులకు సాగునీరు వస్తాయని అప్పులు చేసి మిరప పంట సాగు చేస్తే వర్షాలు రాక చివరి ఆయకట్టు వరకు నీరు అందక పంటలు అన్ని ఎండిపోతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు అరకోర నీరు వచ్చినప్పటికీ ఆ నీటిని ఆయకట్టు ముందు ఉన్న రైతులు తోపాటు అక్రమంగా నాన్ ఆయకట్టు రైతులు డీజిల్ మోటార్లను అమర్చుకొని పైపులు ద్వారా సాగునీరును తరలించకపోవడంతో చివరి ఆయకట్టు వరకు నీరు అందక ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో ఏమి చేయాలోనని దిక్కుతోచని స్థితిలో పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆలూరు బ్రాంచ్ కెనాల్ ఇరిగేషన్ అధికారులు కెనాల్‌పై అక్రమంగామోటార్లను తొలగించి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా కాజీ పురం, బంటనహాళ్, ఏరూరు, దేగలహాల్, బెల్డోన, తిమ్మాపురం, నగరడోన, రామదుర్గం గ్రామాలతో పాటు హాల హర్వి మండలం కొక్కర చెడు, మల్లికార్జునపల్లి, అర్థగేరి గ్రామాల రైతులకు ఆయకట్టు ద్వారా సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ కేవలం బెల్డోన వరకు అరకొర నీరు రావడంతో మిగతా గ్రామాల రైతులు తాగు చేసిన పంటలు ఎండు పోతాయి అంటూ తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ ఆలూరు బ్రాంచ్ కెనాల్‌పై నాన్ ఆయకట్టు రైతులు అక్రమంగా డీజిల్ మోటర్ల ద్వారా సాగునీరును తరలిస్తే పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ అక్రమ పైపులైను తొలగించడం జరిగిందని ఇరిగేషన్ డిఈ మంజునాథ్ తెలిపారు. చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర –ఆదోని రూరల్ : పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశలో చేసిన పోరాటాల ఫలితంగానే ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాబీర్ భాషకు దక్కడం హర్షించదగ్గ విషయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష,డివిజన్ కార్యదర్శి దస్తగిరి లను సీపీఐ నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి మాట్లాడుతూ నియోజకవర్గ కార్యదర్శి నుంచి జిల్లా కార్యదర్శి వరకు అంచలంచెలుగా ఎదగడం, భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయి పదులను దక్కించుకోవాలనే ఆకాంక్షించారు. సెప్టెంబర్ 2న ఆలూరు పట్టణంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ సభకు రైతులు,వ్యవసాయ కూలీలు, కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు,పార్టీ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బసాపురం గోపాల్,పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ,నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి,మెకానిక్ వల్లి,ఏఐవైఎఫ్ నాయకులు అంజిత్ గౌడ్,పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- నందవరం: ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు.డాక్టర్ సరితా అన్నారు. ఆదివారం నందవరంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మిగనూరు సాయిరాం నర్సింగ్ హెూమ్ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సరిత, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ జశ్వితా చౌదరి,ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో 200 మందికి సేవలందించి,60 మంది గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ ,చేసి మిగతా వారికి బిసి, ఇసిజి, సుగర్ టెస్ట్‌తో ఇతర వైద్య పరీక్షలలు కూడా ఉచితంగా అందించి,వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వర్షం కోసం పూజలు

విశాలాంధ్ర-కోసిగి : ఏడాది సరైన వర్షాలు లేక రైతులు ఇప్పటికే వేసిన పంటలను తమ పొలంలో ట్రాక్టర్లతో దున్నేసి, పశువులకు మేతగావేస్తున్నారు.మండలంలో నదితీర గ్రామాలతో పాటు చాలా గ్రామాల్లో వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైర్లు పూర్తిగా ఎండి పోయాయి. వర్షం కురవాలని గ్రామానికి చెందిన శరబంద స్వామి, ముత్తురెడ్డి, రామిరెడ్డి,కాలనీవాసులు ఆదివారం స్థానిక తొమ్మిదవ వార్డులోని రామకమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి ఫల, పుష్ప అలంకరణ మహ మంగళ హారతులు వంటి పూజలు చేసి వర్షం కురవాలని పూజలు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర- హొలగుంద : మండలంలోని నేరానికి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయం రెండో శ్రావణ ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి జయమల్లప్ప స్వామి మల్లికార్జున స్వామీలు పసుపు బండారచన పంచామృతాభిషేకం రుద్రాభిషేకం మంగళ హారతితో పూజించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్వామి దర్శించుకున్న వీరభద్ర గౌడ్ :

మండలంలోని నేరనికి మాల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని శ్రావణమాసం ఆదివారం సందర్భంగా ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అలాగే టిడిపి యువ నాయకుడు గిరి మల్లేష్‌గౌడ్ దర్శించుకున్నారు వీరభద్రగౌడ్ భారీ ఎత్తున తన అనుచరులతో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు మల్లికార్జున స్వామి జయం మల్లప్ప స్వామిలు వీరభద్ర గౌడ్ కు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసి స్వామి వారి అక్షింతలు వేసి ఆశీర్వదించారు భక్తులతో స్వామివారి ఆలయం కిటకిటలాడింది.

ప్రారంభమైన క్రీడ పోటీలు

విశాలాంధ్ర - ఆదోని : విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ మాణిక్ ఎస్ పవార్ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో డివిజన్ పరిధిలో చుట్టుపక్కల గ్రామాల నుండి 53 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీల్లో బాలుర జట్లు ఫుట్బాల్ లో 16 జట్లు, త్రో బాల్ 20 జట్లు, కబడ్డీ 33 జట్లు, డాడ్జ్ బాల్ 12 జట్లు , బాస్కెట్ బాల్ 5, అథ్లెటిక్స్ 41, గర్ల్స్ లో జట్లు, కోకో గర్ల్స్ 22 జట్లు, త్రో బాల్ 20 జట్లు, కబడ్డీ గర్ల్స్ 20 జట్లు, టెన్నికాయిట్ గర్ల్స్ 14జట్లు, అథ్లెటిక్స్ 40 జట్లు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కప్పులతో పాటు రోటరీ క్లబ్ సర్టిఫికెట్లను, కప్పులను అందించడం జరిగింది.

కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జీవన్ సింగ్, సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బసవరాజు, ప్రశాంత్ గాంధీ, రఘునాథ్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వికాస్ బండారి, రాయచోటి సుబ్బయ్య, వినోద్ జైన్, డాక్టర్ సైఫుల్ల, విట్టా రాజేష్, విజయ్ చౌదరి, ఇతేష్, వీరేష్ స్వామి, షణ్ముఖ, శివరాం, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

నేడే శివాలయ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : నూతనంగా నిర్మాణం చేపట్టిన శివాలయం నేడే ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. శివాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాల కాంతులతో, మామిడి తోరణా లతో, టెంకాయ పీచు పందిరి మధ్య వేద పండి తుల హెరామ నామాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా శివాలయ ప్రారంభోత్సవం జరగనుంది. ఇందులో భాగంగానే గ్రామ నడిబొడ్డున చావడి దగ్గర ఉన్న పాత బొడ్డురాయి స్థానంలో కొత్త బొడ్డు రాయి నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు నిర్ణయించు కోవడం జరిగింది. కార్యక్రమానికి మెట్టు నుంటి ఆడపడుచులు పుట్టింటికి రావడం నూతన దుస్తులు ధరించి ఒడిబియ్యంతో వెళ్లి నూతనంగా నిర్మాణం చేపట్టిన పార్వతీ, పరమేశ్వరుల స్వాముల విగ్రహాలను దర్శించుకోవడం జరుగుతుంది. వివిధ రకాల పూజ కార్యక్రమాలను వేద పండితుల మంత్రాల మధ్య నిర్వహించారు.